విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 01, మార్చి 2025

కార్మిక వ్యతిరేక బడ్జెట్

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సుంకయ్య

విశాలాంధ్ర–డోన్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పెట్టిన బడ్జెట్లో కష్ట జీవులకు అన్యాయం జరిగిందని ఏఐటీ యూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సుంకయ్య ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ కష్ట జీవులు కష్టపడి చెమటోడ్చి సంపద సృష్టిస్తున్న కార్మికులు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేస్తున్న స్కీం వర్కర్స్ ఆశా, అంగన్వాడి,మధ్యాహ్న భోజన పథకం ,స్కూల్ స్కావెంజర్స్ ,అలాగే ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న మున్సిపల్ ,మెడికల్, విద్య అనేక రంగాల్లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ కార్మికుల వేతనాల పెంపు ఊసే లేదన్నారు. అసంఘటితనంగా కార్మికులైన ఆటో, హమాలీ, స్ట్రీట్ వండర్స్ అనేక విభాగాల్లో పనిచేస్తున్న కార్మికులకు వేతనాలు పెంపు కానీ వారికి సంక్షేమానికి గాని పనికి భద్రత కానీ సమాజంలో శ్రమజీవులకు గౌరవంగా జీవించడానికి కావలసిన సౌకర్యాలు కానీ లేకపోవడం సిగ్గుచేటన్నారు. ఈ బడ్జెట్ కేవలం అభివృద్ధి పేరుతో మాటల గారడి తప్ప కష్టజీవుల కడుపు కొట్టి బడ్జెట్గా మిగిలిందని కొత్త ప్రభుత్వంలో కార్మికులు స్కీం వర్కర్లు అసంఘటి తరంగా కార్మికులు కార్మికులైన భవనిర్మాణ కార్మికులు వారి శ్రమ నుండి వచ్చిన డబ్బులు కూడా కార్మిక సంక్షేమానికి జమ చేయకుండా మరోసారి మోసం చేశారని వారు ఆగ్రహించారు. లేకుంటే వేతనాల పెంపు కోసం అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వంపై తాడోపేడో తేల్చుకోవడం కోసం కార్మికుల సిద్ధమవుతారని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

రైతు వ్యతిరేక బడ్జెట్

సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు



విశాలాంధ్ర బ్యూరో – నంద్యాల : రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రకటించిన బడ్జెట్ పేదలపై అదనపు భారం పడే విధంగా ఉందని రైతులకు సరైన పద్ధతిలో బడ్జెట్లో కేటాయించలేదని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు తెలిపారు. రాష్ట్రంలో విద్య, వైద్య సామాజిక రంగాలపై దృష్టి లేదని, గత బడ్జెట్ కన్నా 2 శాతం మాత్రమే ఎక్కువ పెరిగే ధరల్తో పోలిస్తే ఈ బడ్జెట్ లో సామాజిక రంగాలకు న్యాయం జరగలేదని వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో పడిందని కౌలు రైతులకు బడ్జెట్ కేటాయింపు లేదని ఆయన విమర్శించారు. పోలవరం జాతీయ ప్రాజెక్ట్ ను మినహాయిస్తే, వ్యవసాయ రంగానికి కేటాయింపు సరిగ్గా లేవని, రాయలసీమ ఉక్కు పరిశ్రమపై చర్చ లేదని రాయలసీమ ప్రాంతానికి ఎన్నో విధాల మేలు చేకూరే విధంగా సిద్దేశ్వరం అలుగు నిర్మాణంపై కూడా చర్చ లేకపోవడం బాధాకరమన్నారు. కొత్త జిల్లాలో కలెక్టరేట్ లు అద్దె బిల్డింగ్ లో ఉన్నాయని, జిల్లాల వారీగా నిధులు కేటాయింపులు లేకపోగా, కొత్త జిల్లాల అభివృద్ధిపై దృష్టి చూపించకపోవడం ఈ బడ్జెట్ రైతు, వ్యవసాయ, ప్రజా వ్యతిరేక బడ్జెట్ అని ఆరోపించారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలను
అసెంబ్లీలో చర్చించాలి

విశాలాంధ్ర – నంద్యాల అర్బన్: రాష్ట్ర వ్యాప్తంగా మునిసిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను అసెంబ్లీ సమావేశాల్లో చర్చించాలని అలాగే కార్మికుల సమస్యల పరిష్కారం కోసం మార్చి 3న కలెక్టర్ కార్యాలయంలో తల పెట్టిన ధర్నాను జయప్రదం చేయాలని ఏఐటియుసి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు రంజిత్, శ్రీనివాసులు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఓబులేసు, ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సోమన్న, అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా కార్యదర్శి నాగరాముడులు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయం నందు వివిధ ప్రజాసంఘాల ముఖ్య నాయకుల సమావేశం పట్టణ అధ్యక్షులు రంజిత్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు చెల్లించే వేతనాల విషయంలో పూర్తి బాధ్యత మున్సిపల్ శాఖకు అప్పజెప్పాలని వారన్నారు. ముఖ్యంగా పారిశుద్ధ్య పనులను ప్రైవేట్ కంపెనీ ఏజెన్సీలకు అప్పజెప్ప రాదని తెలిపారు. కాంట్రాక్ట్ కార్మికులకు శాశ్వత ఉద్యోగ భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు. గత మూడు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలన్నారు. నంద్యాల పట్టణంలో జనాభా ప్రతిపాదకన మున్సిపాలిటీలో కార్మికులను పెంచాలని అలాగే మరణించిన రిటైర్మెంట్ కార్మికుల స్థానాలలో వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగ అవకాశం ఇవ్వాలని వారు పేర్కొన్నారు. ప్రధానంగా ఏఐటీయూసీ రాష్ట్ర సమితి పిలుపు మేరకు మార్చి 6 తేదీన చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేసేందుకు కార్మికులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ప్రజాసంఘాల నాయకులు ప్రతాప్, రవి, భూమని శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

బయోమందుల అమ్మకాలు నిలుపుదల



విశాలాంధ్ర – వెలుగోడు : మండలంలోని ఎరువులు, పురుగు మందుల దుకాణాలను ఆత్మకూరు ఏడి ఆంజనేయ వెలుగోడు మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వారు మాట్లాడుతూ అనుమతి లేని బయో పురుగుల మందులు విక్రయిస్తే కేసులు నమోదు చేయడంతో పాటు దుకాణాలను సీజ్ చేసి, లైసెన్సులను రద్దు చేస్తామని డీలర్లను హెచ్చరించారు. రికార్డులను, స్టాక్ పాయింట్లను పరిశీలించారు. వీరబ్రహ్మేంద్ర ఫర్టిలైజర్స్ దుకాణం నందు రూ.3లక్షల విలువైన 114 లీటర్ల అనుమతిలేని బయోమందుల విక్రయాలను నిలిపి వేస్తూ ఆదేశాలు జారీ చేశారు. జై కిసాన్ జువారి ఎరువుల దుకాణం నందు 65 లీటర్లు రూ.60,500 విలువగల అనుమతి లేని బయోమందుల విక్రయాలను నిలిపివేశారు. అనుమతించబడిన జి-2,జి-3 పొందిన బయోమందులను మాత్రమే రైతులకు విక్రయించాలని డీలర్లను హెచ్చరించారు. స్థానిక మండల వ్యవసాయ అధికారి కార్యాలయం నందు మండల వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో ఆత్మకూరు ఏడి ఆంజనేయ రైతు సేవ కేంద్రం సిబ్బందికి సమీక్ష సమావేశం మరియు సామర్థ్య పెంపు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఈ-పంట నమోదు ఈకేవైసి నందు జిల్లాలో వెలుగోడు మొదటి స్థానంలో ఉన్నందున సిబ్బందిని అభినందించారు, పిఎం కిసాన్ లబ్ధిదారులకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ 52 పూర్తి చేశారు మిగిలిన వారిని త్వరగా రిజిస్ట్రేషన్ పూర్తిచేయాలని సిబ్బందిని ఆదేశించారు. రైతు సేవ కేంద్రం సిబ్బంది ఎల్లవేళలా రైతులకు అందుబాటులో ఉండి, మరింత మెరుగైన పనితీరు కనబరచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ సిబ్బంది సుధారాణి, అంజిత్ కుమార్ రెడ్డి, రైతు సేవ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థుల ఉద్యమానికి ఏఐవైఎఫ్ అండ



విశాలాంధ్ర – నంద్యాల అర్బన్: పశు వైద్య కళాశాల విద్యార్థులు చేపట్టే ఉద్యమానికి ఏఐవైఎఫ్ అండగా ఉంటుందని జిల్లా కార్యదర్శి నాగరాముడు ప్రకటించారు. విద్యార్థులతో కలిసి కలెక్టరేట్ కార్యాలయంలో డిఆర్ఓ రామ నాయక్కి ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి నాగరాముడు మాట్లాడుతూ విద్యార్థులకు అందించే ఉపకార వేతనాలు పెంచి, ఖాళీగా ఉన్న పశువైద్య పోస్టులను భర్తీ చేయాలని అన్నారు. అలాగే వెటర్నరీ కళాశాలలో ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేయాలని తదితర డిమాండ్ల సాధన కోసం ఫిబ్రవరి 3 నుంచి పశువైద్య కళాశాల విద్యార్థులు తరగతులను బహిష్కరించి సమ్మె బాట పట్టనునట్లు ఆయన తెలిపారు. విద్యార్థుల న్యాయబద్ధమైన ఆందోళనకు ఏఐవైఎఫ్ మద్దతు తెలుపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

టైలర్ల సంక్షేమానికి మంత్రి కృషి



విశాలాంధ్ర – బనగానపల్లె : టైలర్ల సంక్షేమానికి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి కట్టుబడి ఉన్నారని మంత్రి సతీమణి బీసీ ఇందిరా రెడ్డి పేర్కొన్నారు. ప్రపంచ టైలర్స్ దినోత్సవం వేడుకలను మండల అధ్యక్షుడు బాలుడు ఆధ్వర్యంలో బనగానపల్లె లోని పొదుపు భవన్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాబనగానపల్లి నాఆరోగ్యం వ్యవస్థాపకరాలు బిసి ఇందిరా పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ టైలర్లకు రెండు సెంట్లు ఇంటి స్థలాలు ఇవ్వడానికి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి కృషి చేస్తున్నారని త్వరలోనే అమలు చేస్తామని అన్నారు. టైలర్లకు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి తమ వంతు సహకారం ఉంటుందని తెలిపారు. ది కింగ్స్ వే టైలర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బిసి జెఆర్ వెల్ఫేర్ ట్రస్ట్ ద్వారా ముగ్గురు టైలర్లకు ఒక్కొక్కరికి రూ.20వేలు ఆర్థిక సాయం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ కాశీం,యూనియన్నాయకులు చెన్నయ్య, కళ్యాణ్ కుమార్, ఉపసర్పంచ్ బురానుద్దీన్, ఎంపీడీవో వెంకటరమణ,తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలపై సమావేశం



విశాలాంధ్ర – ఆత్మకూరు రూరల్ : మున్సిపల్ కార్మికుల సమస్యలపై రాష్ట్ర సమితి తీసుకున్న దశల వారి నిరసనల పిలుపులో భాగంగా శుక్రవారం ఆత్మకూరు ఏఐటీయూసీ కార్యాలయం నందు సిపిఐ కార్యదర్శి టీ.ప్రతాప్ ఆధ్వర్యంలో ఏఐటీయూసీ మున్సిపల్ వర్కర్స్ నాయ కులు ఏ.బీసన్న అధ్యక్షతన మున్సిపల్ వర్కర్స్ రౌండ్ టేబుల్ సమా వేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కె.జి రోడ్ హమాలీ ఏఐటీ యూసీ వర్కర్స్ నాయకులు లల్లు, చాంద్ భాష, మహిళా సమాఖ్య తాలూకా కార్యదర్శి పి.మూర్తి జాబి, మున్సిపల్ వర్కర్స్ నాయకులు యం.నాగరాజు,బి.రాజీవ్, పి.దొరస్వామియం. వసంతరాజు,జి.నరసిం హుడు, ఏ.రూతమ్మ, వర్కర్స్ పాలొన్నారు.

సమాజంలో టైలర్ల పాత్ర కీలకం



విశాలాంధ్ర – కోవెలకుంట్ల : సమాజంలో టైలర్ కీలకపాత్రని టైలర్ లందరూ ఐక్యంగా ఉండి అన్ని రంగాలలో రాణించాలని టిడిపి యువ నాయకుడు పేరా శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. కోవెలకుంట్ల పట్టణంలో శుక్రవారం పేరా బిల్డింగ్స్ ఫంక్షన్ హాల్ లో టైలర్స్ అందరూ టైలర్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి యువ నాయకుడు పేరా శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టైలర్స్ అందరూ ఐక్యంగా ఉండి ప్రభుత్వం ద్వారా తమకు రావాల్సిన సంక్షేమ పథకాలన్నీ పొందాలని అన్నారు. మంత్రి బీసీ జనార్దన్ రెడ్డికి టైలర్స్ అందరు సహకరించాలని టైలర్ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లి వారి సమస్యలు పరిష్కరిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రమణ, సెక్రెటరీ హుస్సేన్ పీరా, సుబ్బారెడ్డి, షఫీ టైలర్ సంఘం వారందరూ పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రగతికి ఊతమిచ్చేలా బడ్జెట్ : మంత్రి

విశాలాంధ్ర – బనగానపల్లె : రాష్ట్ర ప్రగతికి ఊతమిచ్చేలా కూటమి ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ బడ్జెట్ రూపొందించడం జరిగిందని రోడ్లు భవనాలు పెట్టుబడులు మౌలిక సదుపాయలో శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టిన తొలి పూర్తి స్థాయి బడ్జెట్లో అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకాలకు నిధుల కేటాయింపుల ద్వారా ప్రజలకు ఎన్నికల వేళ ఇచ్చిన హామీలు – సూపర్ సిక్స్ అమలులో ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. 2025 – 26 ఆర్థిక సంవత్సరానికి రవాణా శాఖతో కలిపి రహదారులు భవనాల శాఖకు 8,785 కోట్ల కేటాయించడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు తెలిపారు.

సీనియర్ మేటుపై విచారణ

విశాలాంధ్ర – రుద్రవరం :మండలంలోని కొండ మాయ పల్లె గ్రామంలో ఉపాధి హామీ పథకంలో సీనియర్ మేటు రామ సంజమ్మ పై విచారణ జరిపినట్లు ఉపాధి ఏపీవో ప్రతాప్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ సీనియర్ మెటు రామసంజమ్మపై గ్రామానికి చెందిన రాంనగర్ కాలనీకి చెందిన కూలీల పైన దుర్భాషలాడటం, జాబ్ కార్డు అడిగినవారికి జాబు కార్డులు ఇవ్వడం లేదని ఆమెపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులు అందడంతో ఉపాధి హామీ పథకం ఏపీడి సాంబశివరావు,ప్లాంటేషన్ సూపర్వైజర్ రషీద్ భాష రైతులు, కూలీలు గ్రామస్తులతో విచారణ జరిపినట్లు ఆయన తెలిపారు. విచారణకు సంబంధించిన వాస్తవాలను నివేదికల రూపంలో ఉన్నతాధికారులకు పంపడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ విచారణలో రైతులు కూలీలు గ్రామస్తులు పాల్గొన్నారు.

యువతిపై వేధింపులతో ఘర్షణ

విశాలాంధ్ర – కొలిమిగుండ్ల : మండలంలోని నందిపాడు గ్రామంలో యువతిపై వేధింపుల కారణంగా ఘర్షణ పడిన వారిపై కేసు నమోదు చేసినట్లు సిఐ రమేష్ బాబు శుక్రవారం తెలిపారు. గ్రామానికి చెందిన నర్సిగాల్ల గీత అని యువతిని అదే గ్రామానికి చెందిన ఓబన్న వెంటపడి వేధిస్తున్నాడని తెలిపారు. ఈ విషయాన్ని గీత తన తల్లిదండ్రులకు చెప్పగా ఇరు కుటుంబాల వారు కట్టెలతో కొట్టుకుని ఘర్షణ పడ్డారన్నారు. గీత ఫిర్యాదుతో పెద్ద ఓబన్న, హుస్సేనమ్మలపై కేసు నమోదు చేశామని, అదేవిధంగా హుస్సేనమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నరసింహులు, గీత, లక్ష్మీదేవి చరణ్ లపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు సిఐ తెలిపారు.

ఆత్మకూరులో డయేరియా..

తీవ్ర అస్వస్థకు గురై ఇరువురు మృతి

విశాలాంధ్ర – ఆత్మకూరు రూరల్ : నంద్యాల జిల్లా ఆత్మకూరు పట్టణంలోని నీలితోట్ల వీధిలో డయేరియా (అతిసార) వ్యాధిన పడి ఇద్దరు మృతి చెందిన ఘటన తీవ్ర కలకలం రేపు తుంది. పట్టణంలోని నీలి తొట్ల వీధికి చెందిన రహంతుల్లా (59), బషీరున్ (65) అతిసార వ్యాధిన పడి తీవ్రవాంతులు విరోచనాలు కాగా మొదట ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం కర్నూలు పంపించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెంది రని,వీరితోపాటు మరికొందరు అతిసార వ్యాధిన చికిత్స పొందుతున్నట్లు స్థానికులు తెలిపారు. గత వారం రోజుల నుండి కాలనీలోనీ కుళాయిలలో కలిసితనీరు వస్తుందని అధికారులకు చెప్పిన పట్టించుకోవడం లేదని కాలనీవాసులు వాపోయారు. అయితే మున్సిపల్ అధికారులు మాత్రం చనిపోయిన వారు ప్రైవేటు ప్యూరిఫైయర్ వాటర్ తాగుతారని తెలిపారు, డయేరియా వ్యాధి ప్రబలంతో వెంటనే మున్సిపల్ అధికారులు అర్ధరాత్రి పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు. పోలీసులు, మున్సిపల్ అధికారులు, స్థానిక టిడిపి నేతలు వార్డులలో తిరుగుతూ పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు.

రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేసీయో చెల్లించాలి

బాధ్యులైన అధికారులను సస్పెండ్ చేయాలి : సీపీఐ

విశాలాంధ్ర – ఆత్మకూరు రూరల్ : పట్టణంలోని నీలి తోట్ల వీధిలో అతిసారా ప్రబలి గురువారం ఇద్దరు మరణించడం జరిగిందని,కొందరు అనారోగ్యానికి గురై చికిత్స తీసుకోవడం జరుగుతుందని చనిపోయిన వారికి తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ప్రతి కుటుంబానికి రూ.10లక్షల ఎక్స్గ్రేషియో చెల్లించి అతిసారా ప్రబలడానికి కారణమైన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని సీపీఐ జిల్లా నాయకులు ఎం.రమేష్ బాబు తాలూకా కార్యదర్శి టి.ప్రతాప్లు డిమాండ్ చేశారు. శుక్రవారం నీలి తోట్ల వీధిలో వారు పర్యటించి బాధితుల ఆరోగ్య పరిస్థితిలో తెలుసుకొని అనంతరం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అతిసారా లోపించి రెండు రోజులు గడుస్తున్న డీఎంహెచ్ఓ ఈ ప్రాంతాన్ని ఈ రోజు పరిశీలించడం చాలా బాధాకరమని బాధితులు మృతి చెందక మునుపే ముందు జాగ్రత్త హెల్త్ క్యాంప్లు ఏర్పాటు చేసి ఉంటే ఇలాంటి ప్రమాదం జరిగే అవకాశం లేదన్నారు. జిల్లా కలెక్టర్ ఈ సంఘటనపై న్యాయ విచారణ జరిపించాలన్నారు. క్లోరి నేషన్ సక్రమంగా చేయకపోవడం వల్లే నీరు కలుషితమైందని అందువల్లే అతిసారా ప్రబలిందని వారన్నారు. సంబంధిత మున్సిపల్ ఏఈని బాధ్యున్ని చేసి తక్షణమే సస్పెండ్ చేయాలన్నారు. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మృతి చెందిన కుటుంబాలకు ఎక్స్ గ్రేసీయా చెల్లించేలాగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు షేక్షావలి, చాంద్ బాషా,మూర్త్ జాబి తదితరులు పాల్గొన్నారు.

నీరు కలుషితం కాలేదు



విశాలాంధ్ర – ఆత్మకూరు రూరల్ : పట్టణంలోని 5 వ వార్డు నీలితొట్టివీధిలో కొళాయి తాగు నీటి సరఫరాలో నీరు కలుషితం కాలేదని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి తెలిపారు. శుక్రవారం ఆత్మకూరు ఆర్డీఓ కార్యాలయంలో కొళాయిల ద్వారా తాగునీటి సరఫరా కలుషితంపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ఆత్మకూరు పురపాలక సంఘంలోని 5వ వార్డు నీలితొట్టివీధిలో సరఫరా అయ్యే తాగునీటిలో నీరు కలుషితం కాలేదన్నారు. ల్యాబ్ టెస్టుల్లో నీరు కలుషితమైనట్లు నిరూపణ కాలేదని కలెక్టర్ తెలిపారు. కలుషిత నీరు సరఫరా కావడం లేదని ప్రజలు ఎలాంటి ఆందోళనలు చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని రకాల సిబ్బందిల వారు పాల్గొన్నారు.

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల పూర్ణాహుతి

విశాలాంధ్ర – శ్రీశైలం : శ్రీశైలం మహా క్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం నాడు పూర్ణాహుతి కార్యక్రమాన్ని అర్చక స్వాములు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు రుద్రహోమము చండీ హోమము పారాయణలు యాగశాలలో హోమ గుండానికి నూతన వస్త్రాలను నారికేలాలు పలు సుగంధ ద్రవ్యాలను హోమానికి ఆహుతిగా సమర్పించి పూర్ణాహుతి కార్యక్రమాలను అర్చక స్వాములు సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. అనంతరం కళాశాలలో నింపిన జలాన్ని వసంతోత్సవం నిర్వహించి భక్తులపై కలశ జలాలను భక్తులపై చల్లారు చండీశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ పుష్కరణలో త్రిశూల స్నానం కార్యక్రమాలను అర్చకులు నిర్వహించారు. బ్రహ్మోత్సవాల ప్రారంభ సూచికంగా ధ్వజస్తంభానికి స్తంభానికి ఎగురవేసిన ధ్వజ పతాకాన్ని ధ్వజవరోహణ చేసి సాయంకాలం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి అమ్మవార్ల కళ్యాణ తరువాత శుక్రవారం కళ్యాణ మండపంలో సదస్యం నాగవల్లి నిర్వహించారు. నేడు స్వామి అమ్మవార్లకు పుష్పోత్సవం ఏకాంత సేవ అశ్వవాహన సేవతో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి.

ఘనంగా సైన్స్ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర–అవుకు : పట్టణంలోని మదర్ మోడల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు సైన్స్ దినోత్సవ వేడుకలను శుక్రవారం పాఠశాల కరస్పాండెంట్ ముచ్చలపురి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారులు శ్రీధర్ రావు వెంకటేశ్వర రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థినీ,విద్యార్థులచే ఏర్పాటుచేసిన విజ్ఞాన ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాసులు మాట్లాడుతూ భారత దేశ భౌతిక శాస్త్రవేత్త అయిన సర్ చంద్రశేఖర్ వెంకటరామన్ రామన్ ఎఫెక్ట్ను కనుగొని దాని ఫలితాన్ని ధ్రువపరిచిన రోజు అనగా ఫిబ్రవరి 28వ తేదీని జాతీయ సైన్స్ దినోత్సవంగా భారత ప్రభుత్వం ప్రకటించిందని అన్నారు. ప్రతి సంవత్సరం ఈ తేదీన జాతీయ సైన్సు దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ రామ సుబ్బమ్మ, ప్రిన్సిపల్ ప్రమీల, ప్రధానోపాధ్యాయులు రాయసం మురళీమోహన్,ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు, విద్యార్థిని,విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గాడిచర్ల ఆశయాల సాధన కోసం పని చేద్దాం

విశాలాంధ్ర – వెలుగోడు : ఆంధ్రతిలక్ బిరుదాంకితుడు గాడి చర్ల హరిసర్వోత్తమరావు ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని మాజీ సర్పంచ్ అబ్దుల్ కలాం, గాడి చర్ల కమిటీ సభ్యులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి రఘు రాముడు యాదవ్ పేర్కొన్నారు . స్థానిక గ్రంథాలయ శాఖ నందు గాడిచర్ల హరిసరోత్తమ రావు 66వ వర్ధంతిని గాడిచర్ల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ అధికారిణి సుమలత, మెడికల్ స్టోర్ రాము,జనసేన నాయకులు షాలుబాషా, నాగేశ్వరావు యాదవ్, ఓసా నాయకులు సుల్తాన్ మోహిద్దీన్, పేపర్ శివుడు, టిడిపి పట్టణ అధ్యక్షులు ఖలీల్, భరత్, రంగయ్య పెద్దలు,మేదావులు మొదలగు వారు పాల్గొన్నారు.

పీఆర్సీ అమలుకు కేటాయింపులేవి..?

విశాలాంధ్ర – చాగలమర్రి : 2023 జూలై నుండి అమలు చేయవలసిన 12వ పీఆర్సీ ఇప్పటికే 20నెలలు ఆలస్యమైనప్పటికీ, ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో పీఆర్సీ, ఐ.ఆర్ అమలు కొరకు నిధుల కేటాయింపులపై స్పష్టత ఇవ్వలేదని రాష్ట్రోపాధ్యాయ సంఘం ఆం.ప్ర(ఎస్.టి.యు) రాష్ట్ర అదనపు కార్యదర్శి శివశంకర్ మండలం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మస్తాన్ బాష,సుబ్బారావులు తెలిపారు. శుక్రవారం స్థానిక ఎస్టియు కార్యాలయంలో వారు మాట్లాడుతూ సిపిఎస్/జిపిఎస్ కన్నా మెరుగైన పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని ఇచ్చిన హామీపై బడ్జెట్లో ఎటువంటి ప్రకటన లేదని విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్ అందిస్తామని చేసిన ప్రకటనను స్వాగతిస్తున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మహబూబ్ బాష, ఆర్థిక కార్యదర్శి మాబుహుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ డ్రైవర్కు ఘన సన్మానం

విశాలాంధ్ర – ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ ఆర్టీసీ డిపోలో గత 34 సంవత్సరాలుగా విశిష్ట సేవలను అందించి శుక్రవారం పదవి విరమణ చేసిన ఆర్టీసీ డ్రైవర్ గోల్కొండ షేక్ సుభాన్ వలిని అధికారులు, కార్మికులు ఘనంగా సత్కరించారు. డిపో ఆవరణలో జరిగిన కార్యక్రమంలో డిపోమేనేజర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మూడు దశాబ్దాలకు పైగా సుభాన్ వలి ఒక్క యాక్సిడెంట్ కూడా చేయకుండా అత్యుత్తమ సేవలు ఈ డిపోకు అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ విద్యుత్ డిఈఈ రవికాంత్ చౌదరి, డిపో ఎన్ఎంయు యూనియన్ నాయకులు రాజశేఖర్, ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు దానం, సలాం, కండక్టర్ రోశన్న వైఎస్ఆర్ యూనియన్ సుందర్ రాజు, కార్మిక నేతలు, డ్రైవర్ వలి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవాలు





విశాలాంధ్ర – నందికొట్కూరు : పట్టణంలోని స్థానిక శ్రీ చైతన్య పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల భౌతికశాస్త్ర ప్రధాన అధ్యాపకులు తలత్ పర్వీన్ ప్రభుత్వ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు రామిరెడ్డి పాల్గొన్నారు. ముందుగా ప్రభుత్వ కళాశాల భౌతిక శాస్త్రప్రధాన అధ్యాపకులు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ కోటయ్య చౌదరి ,ప్రిన్సిపాల్ దీప, కోఆర్డినేటర్ రమణయ్య,అకాడమిక్ డీన్ ఉమామహేశ్వరరావు, ఏవో గోపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర – వెలుగోడు : పట్టణములోని లిటిల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం ఉపాధ్యాయులు ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని పాఠశాలలో కరస్పాండెంట్ డాక్టర్ ఎం ఎఫ్ ఇమ్మానియేల్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉపాధ్యాయులతో కలిసి సివి రామన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అలాగే సైన్స్డే పురస్కరించుకొని విద్యార్థినీ, విద్యార్థులు చేసిన పలు నమూనాలు పలువురిని ఆకట్టు కున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



విశాలాంధ్ర – చాగలమర్రి : పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆ పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముందుగా రామన్ ఎఫెక్ట్ కనుగొన్న సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర– కోవెలకుంట్ల: పట్టణ పరిధిలోని స్థానిక

ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పరిశీలన దృష్టిని కలిగి ఉండాలని, శాస్త్రీ దృక్పథాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన క్విజ్ పోటీ వ్యాసరచన పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు యు వెంకటేశ్వర్ రెడ్డి, ఏ కృష్ణదాసు, పి అన్నపూర్ణ, హెచ్. రామ సుబ్బారెడ్డి ఎ .కృష్ణ శశాంక, ఎ .లక్ష్మీదేవి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 01, మార్చి 2025

జిల్లాకు తీరని అన్యాయం, మొండి చేయి : బి.గిడ్డయ్య

విశాలాంధ్ర - కర్నూలు : రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ రూ.3,22,359 కోట్లలతో ప్రవేశపెట్టిన బడ్జెట్లో సూపర్ సిక్స్ పథకాలకు కొంత ప్రాధాన్యత ఇచ్చినప్పటికీ, జిల్లాలో పెండింగ్లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు వేదవతి, ఆర్డీఎస్ కుడి కాలువ, గుండ్రేవుల రిజర్వాయర్ ప్రాజెక్టులకు నిధులు కల్పించక పోవడం జిల్లా ప్రజలకు బాధ కలిగించిందని సీపీఐ జిల్లా కార్యదర్శి బి. గిడ్డయ్య అన్నారు. చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో సాగునీటి ప్రాజెక్టులు ముఖ్యంగా వేదవతి ఆర్డీఎస్, గుండ్రేవుల రిజర్వాయర్ ప్రాజెక్టులకు నిధులు కేటాయించిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చి బడ్జెట్లో కేటాయింపులు చేయకపోవడం సమంజసం కాదన్నారు. జిల్లాలోని పశ్చిమ ప్రాంతం లో కరువు విలయ తాండం చేస్తున్న దని వేలాది కుటుంబాలు వలస పోయా రన్నారు. జిల్లాకు సాగునీరు, తాగు నీరు, దొరకక ప్రజలు అనేక ఇబ్బందులకు గురవు తున్నారని తెలిపారు. ఉపాధి లేక పనులు లేక సుదూర ప్రాంతాలకు వలసపోతు న్నారని, బడ్జెట్లో జిల్లాకు తీరని అన్యాయం జరిగిందని, సవరణలు చేసి వేదవతి, ఆర్డీఎస్, గుండ్రేవుల రిజర్వాయర్కు నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

పదో తరగతి పరీక్షలు పగడ్బంగా నిర్వహించాలి : జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : ఈ నెల 17 నుండి 31వ తేదీ వరకు నిర్వహించనున్న పదో తరగతి పరీక్షల్లో ఎలాంటి పొరపాట్లు జరగకూడదని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా చీఫ్ సూపరింటెండెంట్లను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని సునయన ఆడిటోరియంలో పదో తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణకు సంబంధించి చీఫ్ సూపరింటెండెంట్లకు నిర్వహించిన ఓరియంటేషన్ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పదో తరగతి పరీక్షల నిర్వహణకు సంబంధించి ఏ అవాంఛనీయ సంఘటన పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. చీఫ్ సూపరింటెండెంట్లు వారికి కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలన్నారు. గత మూడేళ్లల్లో జరిగిన సంఘటనల దృష్ట్యా సమస్యాత్మకంగా గుర్తించిన పరీక్ష కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఈ కేంద్రాల్లో సజావుగా పరీక్షలు జరిగేలా పోలీసులు, తహశీల్దార్ల సహకారం తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. సమస్యాత్మక పరీక్ష కేంద్రాలను చీఫ్ సూపరింటెండెంట్లు వెళ్లి, పరిశీలించి, ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. 39 పోలీస్ స్టేషన్ లను స్టోరేజ్ పాయింట్లుగా గుర్తించడం జరిగిందని, పరీక్ష సమయం పూర్తి కాగానే ఆన్సర్ షీట్ లు పోస్టాఫీస్కి చేరే విధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. స్టోరేజ్ పాయింట్లను ముందుగానే చూసుకోవాలని కలెక్టర్ చీఫ్ సూపరింటెండెంట్ లను ఆదేశించారు. స్టోరేజ్ పాయింట్

వద్ద క్వశ్చన్ పేపర్ ప్యాకెట్లను తీసుకునే సమయంలో ఎగ్జామినేషన్ తేది, సబ్జెక్టు, పేపర్ కోడ్, మీడియంలను అక్కడే వెరిఫై చేసుకోవాలన్నారు. ఎగ్జామినేషన్ సెంటర్లో ఉన్న ప్రతి రూమ్ లో ఎగ్జామినేషన్ టైం టేబుల్ ను పెట్టాలన్నారు. జిరాక్స్ షాప్ సెంటర్లు పరీక్ష కేంద్రాల వద్ద లేకుండా కార్మిక శాఖ అధికారికి ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. మాల్ ప్రాక్టీసెస్, మాస్ కాపీయింగ్ లాంటివి జరగకుండా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అటు విద్యార్థి భవిష్యత్తుకు, ఇటు మీ కెరియర్కు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పదో తరగతి పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించాలని చీఫ్ సూపరింటెండెంట్ లను ఆదేశించారు. వాల్లేని హైస్కూళ్లకు ఎస్టిమేట్లు వేసి నివేదిక ఇవ్వాలని కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి శామ్యూల్ పాల్, ఎగ్జామినేషన్ నోడల్ ఆఫీసర్ చంద్రభూషణ్, డిప్యూటీ డీఈవోలు, చీఫ్ సూపరింటెండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

పశువైద్య విద్యార్థుల ఉద్యమానికి అండగా..

విశాలాంధ్ర - కర్నూలు: పశువైద్య విద్యార్థులకు ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, ఏపీ రైతు సంఘం అండగా ఉంటుందన్నారు. శుక్రవారం కర్నూలు జిల్లా పశుసంవర్ధక శాఖ జేడీ శ్రీనివాసులుకి వినతిపత్రం అందచేశారు. స్టైఫండ్ పెంచాలని, ఖాళీగా ఉన్న పశువైద్య పోస్టులను భర్తీ చేయాలని, వెటర్నరీ కాలేజీలలో ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చెయ్యాలని డిమాండ్ చేశారు. పశువైద్య విద్యార్థుల ఆందోళనకు రాష్ట్ర ప్రభుత్వ స్పందించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.జగన్నాథం, జిల్లా సహాయ కార్యదర్శి డి.శ్రీనివాసరావు, సురేంద్ర, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు, నగర అధ్యక్ష, కార్యదర్శులు నాగరాజు, బిసన్న, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్నలు పాల్గొన్నారు.

కార్మికురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : ప్రమాదంలో మృతి చెందిన కార్మికుని కుటుంబానికి హెూటల్ వర్కర్స్ యూనియన్ అండగా నిలిచింది. ఈ యూనియన్ కార్మికులు ఆర్థిక సాయం అందజేసి ఆదుకున్న సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. నగరంలో జాతీయ రహదారిపై ఉన్న హెూటల్ తాజ్ ప్యాలెస్లో ప్రక్కన పని చేస్తున్న రాములమ్మ అనే హెూటల్ కార్మికురాలు తన విధులు ముగించుకొని తిరిగి ఇంటికి వచ్చే క్రమంలో రోడ్డు దాటుతుండగా ప్రమాదవశాత్తు కారు ఢీకొట్టడంతో అక్కడికి అక్కడే మృతి చెందింది. ఈ విషయం తెలిసిన హెూటల్ వర్కర్స్ యూనియన్ నాయకులు వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేసి ఆదుకున్నారు. ఈ సందర్భంగా హెూటల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు, పురుషోత్తం, రామాంజ నేయులు, మాట్లాడుతూ జిల్లాలోని వివిధ హెూటల్స్లో పనిచేస్తున్న కార్మికులందరికీ సంక్షేమ చట్టాన్ని ప్రభుత్వం అమలు చేయాలని, హెూటల్ యాజమాన్యం కార్మికులందరికీ భవిష్య నిధి ఈఎస్ఐ చట్టాన్ని తక్షణమే అమలు చేసి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప అధ్యక్షులు నాగేంద్ర, అబ్దుల్ వహాబ్, నరసింహ, ఆనందు, అబ్దుల్లా, రంగనాయకులు, శ్రీకాంత్, బద్రి, నాగరాజు, ఉమేష్ , బువ్వమ్మ, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

విశాలాంధ్ర-హెూళగుంద: స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీలో శనివారం నుండి మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ప్రారంభమవుతాయని కాలేజీ ప్రిన్సిపాల్ కె.ప్రవీణ శుక్రవారం తెలిపారు. పరీక్షలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 వరకు జరుగుతాయని అన్నారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో 117 మంది రెండో సంవత్సరం ఇంటర్మీడియట్ విద్యార్థులు 153 ప్రైవేట్ విద్యార్థులు 17 మంది పరీక్షలకు హాజరవుతారని అన్నారు.

విశాలాంధ్ర- ఆలూరు: ఇటర్ పరీక్షలకు జిల్లా ఇంటర్ బోర్డు అధికారులు ఆదేశాల మేరకు సర్వం సిద్ధం చేశామని. పరీక్షలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను ఇప్పటికే పూర్తి చేసామని. శనివారం పత్రిక విలేకరులతో ప్రిన్సిపాల్ రమాదేవి మాట్లాడుతూ, మర్చి 1 నుంచి 20 వరకు వీటిని నిర్వహించనున్నారు. జంబ్లింగ్ పద్ధతిలో జరిపేందుకు చర్యలు చేపట్టామని. పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. వీటి లైవ్ స్ట్రీమింగ్ను రాష్ట్ర, జిల్లా ఇంటర్ బోర్డు కార్యాలయాలకు అనుసంధానం చేశారు అని తెలిపారు. ప్రథమ సంవత్సర విద్యార్థులు 1408, ద్వితీయ సంవత్సర విద్యార్థులు 1243 మంది హాజరుకానున్నారు. పరీక్షలు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరగనున్నాయి.

ట్రేడ్ లైసెన్స్ రుసుముల వసూలుకు అదనపు కౌంటర్

విశాలాంధ్ర -కర్నూలు సిటీ : నగరంలో వ్యాపార, వాణిజ్య దుకాణాలకు ట్రేడ్ లైసెన్స్కు సంబంధించి శుక్రవారం నగరపాలక కార్యాలయంలో పన్ను వసూలు కేంద్రం వద్ద జనరద్దీ ఎక్కువగా ఉండటంతో, అధికారులు అప్పటికప్పుడు అదనంగా మరో కౌంటర్ ఏర్పాటు చేశారు. రాత్రి వరకు ట్రేడ్ లైసెన్స్ రుసుములను వసూలు చేశారు. పన్ను వసూలు కేంద్రాన్ని ప్రజారోగ్య అధికారి డాక్టర్ కె.విశ్వేశ్వర్ రెడ్డి, మేనేజర్ ఎన్.చిన్నరాముడు పరిశీలించారు.

మాజీ ఎమ్మెల్యే రాజు మృతికి సంతాపం

విశాలాంధ్ర - కర్నూలు : ఎస్టీయూ ప్రధానకార్యదర్శి, సీపీఐ కేరళ నాయకులు, మాజీ ఎమ్మెల్యే పి.రాజు (73) మృతికి వృత్తిదారుల సమాఖ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామాంజనేయులు, ఏపీ మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.రంగనాథ్, కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎం.విజయకుమార్లు ఒక ప్రకటనలో సంతాపాన్ని తెలియజేశారు. కేరళలో సీపీఐ నాయకునిగా, మత్స్య కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎనలేని సేవలందించిన పి.రాజు మృతి కార్మికుల ఉద్యమానికి కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటన్నారు. సంతాపాన్ని తెలియజేస్తూ ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని చేతి వృత్తి వృత్తిదారుల సమాఖ్య ఏపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామాంజనేయులు, ఏపీ మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.రంగనాథ్, కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎం.విజయ్ కుమార్లు ఒక ప్రకటనలో తెలిపారు.

నాటుసారా నిర్మూలనలో భాగస్వాములు కావాలి

విశాలాంధ్ర - పెద్దకడబూరు : నాటుసారా నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎక్సైజ్ శాఖ సీఐ బార్గవ రెడ్డి పిలుపునిచ్చారు. జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ శ్రీదేవి, అసిస్టెంట్ కమిషనర్ హనుమంతురావు, జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ అధికారి సుధీర్ బాబు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం నాటుసారా నిర్మూలన నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని కల్లుకుంట గ్రామంలో నాటుసారా రహిత సమాజ నిర్మాణం కొరకు" అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఘనంగా మస్తాన్వలి ఉరుసు

విశాలాంధ్ర- చిప్పగిరి: హజరత్ దివాన్ మస్తాన్ వలి 39వ ఉరుసు మహెూత్సవాలను శుక్రవారం నంచర్ల గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని ప్రతి యేటా నిర్వహించే హజరత్ దివానే మస్తాన్ వలి ఉరుసు ఈ సంవత్సరంఉరుసు మహెూత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. నంచర్ల గ్రామంలోని హజరత్ దివాన్ మస్తాన్ వలి దర్గా నుండి స్వామి వారి ప్రతిమను అశ్వంపై గ్రామ పూర వీధుల గుండా ఊరేగిస్తూ గ్రామంలోనే సుంకులమ్మ దేవాలయం వరకు ఊరేగింపుగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తాదులు వారి వారి మొక్కులను స్వామివారికి తీర్చుకున్నారు.

భూ సర్వేకు రైతులు సహకరించాలి

విశాలాంధ్ర - సి.బెళగల్: భూ సర్వేకు రైతులు సహకరిస్తేనే సమస్యలు పరిష్కారం అవుతాయని తహశీల్దార్ పురుషోత్తం అన్నారు. శుక్రవారం మండలంలో చేపట్టిన భూ సర్వేను పరిశీలించి, అనంతరం ఆయన మాట్లాడారు. ఇప్పటి వరకు 20శాతం పూర్తయిందని తహసీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ నాగభూషణం రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

నిధులు కేటాయింపుపై స్పష్టత లేదు

విశాలాంధ్ర - ఆస్పరి : రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో ఉద్యోగ, ఉపాధ్యాయుల పీఆర్సీ, ఐఆర్ అమలు కొరకు నిధులు కేటాయింపులపై స్వష్టత లేదని ఎస్టీయూ జిల్లా అసోసియేషన్ ప్రెసిడెంట్ పి.నాగేంద్రప్ప విమర్శించారు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్పై ఆయన స్పందించారు. గత ఎన్నికల్లో ఎంతో నమ్మకంతో కూటమి ప్రభుత్వానికి ఉద్యోగ, ఉపాధ్యాయులు పూర్తిగా మద్దతు ఇచ్చారన్నారు. అధికారంలోకి వచ్చాక ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఈ ప్రభుత్వం ఏమి చేయలేదని, ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఉపాధ్యాయులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. 2023 జూలై నుండి అమలు చేయవలసిన 12వ పీఆర్సీ ఇప్పటికీ 20 నెలలు ఆలస్యమైనప్పటికీ శుక్రవారం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తీవ్ర అన్యాయం జరిగిందని వాపోయారు. పాఠశాల విద్యకు గత సంవత్సరంలో 10.15 శాతం నిధులు కేటాయించగా, ప్రస్తుత బడ్జెట్లో 9.81 శాతం మాత్రమే నిధులు కేటాయించారన్నారు.

కాలనీల్లో సమస్యల పరిష్కారానికి చర్యలు

విశాలాంధ్ర -కర్నూలు సిటీ: నగర పరిధిలోని కాలనీల సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కారించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు తెలిపారు. శుక్రవారం 46వ నరసింహారెడ్డి నగర్లో వివిధ కాలనీల్లో కమిషనర్ విస్తృతంగా పర్యటించారు. ఆయా కాలనీల్లో పూడికతీత పనులు, ధ్వంసమైన మురుగు కాలువలు, కేసి కాలువ వద్ద రక్షణ వలయంలను పరిశీలించారు. వాటికి మరమ్మతులు చేపట్టాలని, వెంటనే పూడికతీత పనులు చేపట్టాలని ఆదేశించారు. తాగునీటి వృథాకు ఆస్కారం లేకుండా తక్షణమే పైప్లైన్, కొళాయిల వద్ద లీకేజీలను అరికట్టాలని పేర్కొన్నారు. అలాగే వివిధ కాలనీల్లో మురుగు కాలువల నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించాలని కమిషనర్ ఆదేశించారు. అంతకన్నా ముందు ఆయన కలెక్టరేట్లోని అన్న క్యాంటీన్ను పరిశీలించారు. నెహ్రూ నగర్, పోస్టర్ కాలనీ, ఎస్టీబీసీ గ్రౌండ్ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. కార్యక్రమంలో కార్పొరేటర్

శ్రీనివాసరావు, డీఈఈ గంగాధర్, ఏఈ నాగజ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి : బి.గిడ్డయ్య

విశాలాంధ్ర - ఆస్పరి : పదో తరగతిలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య ఆకాంక్షించారు. శుక్రవారం మండలంలోని కైరుప్పల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు కామ్రేడ్ బండమీది వెంకటేశ్వర్లు సేవాసమితి ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లు, స్కేల్లు, పెన్నులను బి.గిడ్డయ్య అందజేశారు. ఈ సందర్భంగా బి.గిడ్డయ్య మాట్లాడుతూ ఈనెల 17న జరగబోవు పదో తరగతి పరీక్షలు ప్రారంభం కాబోతున్నాయని, విద్యార్థులు బాగా చదివి ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకుని వాటికి అనుగుణంగా ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. తల్లిదండ్రులను, గురువులను గౌరవిస్తు మంచి ప్రవర్తనతో సమాజంలో మంచి పేరు ప్రఖ్యాతలు గడించి, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అయన ఆకాంక్షించారు. బండమీద వెంకటేశ్వర్లు సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతి ఏడాది కూడా హై స్కూల్లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు తో పాటు బహుమతులు అందజేయడం అభినందినీయమన్నారు. సీపీఐ మండల కార్యదర్శి విరుపాక్షి, ప్రధానోపాధ్యాయులు షఫీ, బండమీది వెంకటేశ్వర్లు సేవాసమితి ట్రెజరర్ రమేష్, ఉప సర్పంచ్ వెంకటేష్, నాయకులు వీరేష్, రంగేశ్, చందు, సురేష్, రేవన్, ఉపాధ్యాయులు రామాంజనేయులు, అబ్రహం, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

టూరిజం యూనిట్లను అభివృద్ధి పథంలో నడపండి

విశాలాంధ్ర - కర్నూలు : ఏపీ టూరిజం కార్పొరేషన్ కు జి.లక్ష్మీనారాయణ అధికార బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం డివిజన్ కార్యదర్శి వై.రాజ శేఖర్ ఆధ్వర్యంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్.మునెప్పలు పుష్ప గుచ్చాం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూలు డివిజన్ పరిధిలోని టూరిజం యూనిట్లను అభివృద్ధి పథంలో నడపాలని కోరారు. టూరిజం సంస్థలో యూనిట్లు కొన్నిటిని అతి తక్కువ ధరలకు లీజులకు ఇవ్వటం జరిగిందని, వాటిని లీజులు రద్దు చేసి కార్పొరేషన్ నడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ టూరిజం రాష్ట్ర అధ్యక్షుడు సి.రామకృష్ణ, డిప్యూటీ మేనేజర్ సువర్ణ కుమారి, యు.రాజు, ఈశ్వర్, తిమ్మన్న, ఆంజనేయులు పాల్గొన్నారు.

ఏపీజీబీ ప్రధాన కార్యాలయం కడపలోనే కొనసాగించాలి

విశాలాంధ్ర-పత్తికొండ: ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయం కడపలోనే కొనసాగించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వెంకటేశ్వర రెడ్డి, సీఐటీయూ మండల కార్యదర్శి గోపాల్ డిమాండ్ చేశారు. శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపీలో నాలుగు గ్రామీణ బ్యాంకులు కలిసి ఒక గ్రామీణ బ్యాంకు గా ఏర్పాటు చేస్తున్నందున కడపలో ఉన్న ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయాన్ని రాజధాని అమరావతికి తరలించే ఆలోచనను విరమించుకోవాలన్నారు. అనంతరం బ్యాంక్ మేనేజర్కు వినతి పత్రం అందజేశారు. సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు రంగారెడ్డి, నాయకులు గంగన్న, మధు, రంగన్న, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

చెట్టు కొమ్మ విరిగి విద్యార్థినీలకు గాయాలు

విశాలాంధ్ర - సి.బెళగల్: చెట్టు కొమ్మ విరిగి విద్యార్థినీలపై పడటంతో ఇరువురికి స్వల్ప గాయాలు, ఒకరికి తీవ్ర గాయం అయిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. మండల పరిధిలోని పోలకల్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో చోటుచేసుకొంది. శుక్రవారం సైన్స్ డే సందర్భంగా హై స్కూల్ మైదానంలో విద్యార్థులకు సైన్స్ డే ప్రాధాన్యత గురించి, ఉపాధ్యాయులు వివరించడం జరిగింది. ఆ సమయంలో శ్రీలేఖ, ఉమా, ఇందుల మీద చెట్టు కొమ్మ విరిగి పడటంతో ఇరువురికి స్వల్పంగా గాయాలు కాగా, శ్రీలేఖ అనే విద్యార్థినికి తీవ్ర గాయం అయ్యింది. అంబులెన్సు సాయంతో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు అయ్యస్వామి కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యం అనంతరం ప్రమాదమేమి లేదని చెప్పినట్లు సమాచారం.

శివ లింగాల భారీ ఊరేగింపు

విశాలాంధ్ర- హెూళగుంద: హెూళగుందలో శుక్రవారం సాయంత్రం ఏడు గంటలకు ఓం శాంతి ఆధ్వర్యంలో శివలింగాలను పురవీధులో భారీ ఊరేగింపు నిర్వహించారు. ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరి య విశ్వవిద్యాలయం కేంద్రం నుండి మేళతాళాలతో, ముత్తైదువుల 101 కలశాలు, ఓం శాంతి జెండాలు, పూర్ణకుంభంతో ఊరేగించారు. ఓంశాంతి పూర్ణిమ అక్క మాట్లాడుతూ అన్ని ధర్మాల సారాంశం ఒక్కటేనని, ప్రపంచ శాంతి కోసం అందరూ పాటుపడాలని ఉపదేశించారు. దేశాభివృద్ధిలో అందరూ ఏకమై కృషి చేయాలన్నారు.

రమణీయం బుగ్గ రమేశ్వరుడి రథోత్స వేడుకలు

విశాలాంధ్ర - ఓర్వకల్లు : మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా కాల్వ బుగ్గ క్షేత్రంలో శుక్రవారం సాయంత్రం నిర్వహించిన శ్రీ భ్రమరాంబ బుగ్గ రామేశ్వర స్వామి రథోత్సవం అత్యంత రమణీయంగా సాగింది. ఆలయ ఈఓ కే మద్దిలేటి ఆధ్వర్యంలో నిర్వహించిన రథోత్సవ వేడుకలను తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు వేలాదిగా తరలివచ్చారు. కార్యక్రమంలో ముందుగా ఆలయ అధికారులు వారికీ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆది దంపత ఉత్సవమూర్తులను నూతన పట్టు వస్త్రాలు, పూలమాలలతో అలంకరించి పల్లకిలో ఆశీనులు చేశారు. వేద మంత్రోచ్చరణలతో మంగళ వాయిద్యాల మధ్య స్వామివార్లను ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, టీటీడీ బోర్డు మెంబర్ మల్లెల రాజశేఖర్, టీడీపీ యువ నాయకులు పరిటాల శ్రీరామ్, పాణ్యం టీడీపీ యువ నాయకులు గౌరు జనార్ధన్ రెడ్డి, స్వామి ఉత్సవ విగ్రహాలను పల్లకిలో ఊరేగించి రథశాల వద్దకు చేర్చారు. అశేష జన సందోహం మధ్య రథంపై విహరిస్తున్న ఆది దంపతులను భక్తులు కనురాలా వీక్షించి కరతాళ ధ్వనులతో భక్తిభావాన్ని చాటుకున్నారు. రథశాల వద్ద నుంచి బయలుదేరిన స్వాములవారు రథం ఆలయం ఎదురుగా ఉన్న నంది మండపం వరకు వెళ్లి, తిరిగి మరలా పూర్వ స్థానానికి చేరుకుంది.

నయనానందం.. నన్నూరు నగరేశ్వర స్వామి రథోత్సవ వేడుకలు: మండల పరిధిలోని నన్నూరు గ్రామంలో వెలసిన నగరేశ్వర స్వామి రథోత్సవ కార్యక్రమం భక్తజన సందోహం మధ్య నయనానందంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గౌరుచరిత, యువనాయకులు గౌరు జనార్దన రెడ్డి, బి.విశ్వేశ్వర రెడ్డి, క్రిష్ణరెడ్డి, షాంశుద్దీన్, ఖాజామియ్య, తలారి విజేయుడు గ్రామ ప్రజలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

సామాన్యులకు అనుకూలమైన బడ్జెట్

విశాలాంధ్ర ఆదోని రూరల్: పేద, మధ్యతరగతి ప్రజలకు ఆర్థిక పరమైన స్థితిగతులను మెరుగుపరుచుకునే రీతిలో రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టడం ఎంతో గర్వించదగ్గ విషయమని టీడీపీ మాజీ ఇంచార్జ్,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుడిసె కృష్ణమ్మ అన్నారు. శుక్రవారం ఆమె నివాసం ఏర్పాటు చేసిన మీడియ సమావేశంలో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టిన మొట్ట మొదటి పూర్తిస్థాయి బడ్జెట్ లో సంక్షేమానికి, అభివృద్ధికి హామీల అమలు తమ ప్రాధాన్యత ఇచ్చి స్వర్ణాంధ్ర నిర్మాణానికి బాటలు వేయడం జరుగుతుందన్నారు.వైసిపి చేసిన విధ్వంశాల నుంచి వ్యవస్థలను పునరుద్ధరిస్తూ అనేక సవాళ్లను సంక్లిష్ట పరిస్థితులను అధిగమించి రాష్ట్రాన్ని పునరునించేలా బడ్జెట్లో రూపొందించిన ఆర్థిక శాఖ మంత్రి కేశవ్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనారిటీ రైతుల మహిళల కొనుగోలు శక్తి పెరిగేలా ప్రాంతీయ అసమానతలు అధిగమించేలా అభివృద్ధి వికేంద్రీకరణకు ప్రాధాన్యత ఇచ్చే విధంగా బడ్జెట్ రూపొందించడము జరిగిందన్నారు. సమావేశంలో మాజీ ఎంపీపీ మురళి, మాజీ సర్పంచ్ కపటి మాధవ తదితరులు పాల్గొన్నారు.

ఆప్కాస్ రద్దు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు: గత ప్రభుత్వం లో మున్సిపల్ కార్మికులు 17 రోజులపాటు సమ్మెను కొనసాగించడం జరిగిందని, ఆ సమ్మె సందర్భంగా అప్పటి ప్రభుత్వం కార్మికులకు ప్రయోజనం చేకూర్చే ఒప్పందాలు చేయడం జరిగిందని, ఆ ఒప్పందాలను కూటమి ప్రభుత్వం అమలు చేయడంలో విఫలం చెందిందని మున్సిపల్ కార్మికులకు ఆప్కాస్ రద్దు నిర్ణయాన్ని తక్షణమే కూటమీ ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని ఎమ్మిగనూరు పట్టణంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సీపీఐ కార్యాలయంలో రౌండ్ సమావేశ నిర్వహించడ జరిగింది. ఏఐటీయూసీ తాలూకా అధ్యక్ష కార్యదర్శి వీరేష్ తిమ్మ గురుడు, పట్టణ అధ్యక్షుడు, కార్యదర్శి నరసింహారెడ్డి, విజయేంద్ర మున్సిపల్ వర్కర్స్ కార్మికులు శివ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో సమాన పనికి సమాన జీతం, కాంట్రాక్ట్ హౌససోర్సింగ్ ఉద్యోగులు పర్మినెంట్ హామీల అమలు కోసం మున్సిపల్ కార్మికులు దీర్ఘకాలిక పోరాటాలు నిర్వహించారు. నిర్బంధాలు, అరెస్టులు, అక్రమ కేసులు ఎదుర్కొని మిలిటెంట్ పోరాటాలు నిర్వహించారు. 2023 డిసెంబర్ 26 నుండి 2014 జనవరి 11వ తేదీ వరకు 17 రోజులు చారిత్రాత్మక సమ్మెను నిర్వహించడం జరిగిందని తెలిపారు. నాటి ప్రభుత్వం కార్మికులందరికీ వర్తింపచేసే విధంగా రాతపూర్వకంగా ఇచ్చిన హామీలు ఊసులో లేకుండా పోయాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు దాదావలి, మల్లికార్జున గౌడ్, రాజీవ్, ఖాజా, నరసింహులు, నాగరాజు, బాష, రవి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

విశాలాంధ్ర - ఆదోని క్రైం: మున్సిపల్ కార్మికులకు గత సమ్మె కాలంలో ప్రభుత్వంతో కుదిరిన ఒప్పందం ప్రకారం కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేసి, రూ.26 వేలు వేతనాలు ఇవ్వాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు అజయ్ బాబు డిమాండ్ చేశారు. శుక్రవారం ఓ కళ్యాణ మండపంలో ఆదోని మున్సిపల్ కాంట్రాక్టర్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం మున్సిపల్ కార్మిక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఓబీ నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా అజయ్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మానుకొని, పెరుగుతున్న జనాభా కనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచాలని, కాంట్రాక్ట్ కార్మికుల రిటైర్మెంట్ వయస్సును 62 ఏళ్లకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ నెల 17వ తేదీ నుండి దశలవారీగా ఆందోళన కొనసాగించామని, ఈ నెల మూడో తేదీన సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని, 6వ తేదీన చలో విజయవాడ కార్యక్రమానికి కార్మిక సంఘాలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీఐటీయూ నాయకులు గోపాల్, తిప్పన్న, ఐఎన్టీయూసీ నాయకులు దేవిశెట్టి ప్రకాష్,

ఏఐటీయూసీ నాయకులు వైటి భీమేష్, కల్లుబావి రాజు, హుసేని, రైతు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎల్లప్ప, గంగన్న, మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు జాన్ బాబు, జయరాజు, లక్ష్మన్న, నర్సిములు అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పత్తికొండ: వేసవిలో గ్రామాల్లో తాగునీటి ఎద్దడి నివారణకు అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు సూచించారు. శుక్రవారం ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్లో ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు నియోజకవర్గస్థాయి అధికారుల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని పత్తికొండ, తుగ్గలి, మద్దికేర, క్రిష్ణగిరి, వెల్దుర్తి మండలాలలో ఏ గ్రామంలోనైనా తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. పత్తికొండ పట్టణంలో రెండు రోజులకు ఒకసారి తాగునీరు సరఫరా చేయాలని పంచాయతీ అధికారులకు ఆదేశించారు. భూగర్భ

జలాలు అడుగంటే అవకాశం ఉన్నందువలన నీటి సమస్య ఉత్పన్నమయ్యే గ్రామాలను గుర్తించి బోర్లను లోతుకు తవ్వడం, కొత్తబోర్లు అవసరమయ్యే ప్రాంతాలను గుర్తించాలన్నారు. కొన్ని గ్రామాల్లో పారిశుధ్య లోపం కనిపిస్తోందని, పంచాయతీ కార్యదర్శులు వారంలో నాలుగు రోజులు ఆయా గ్రామాల్లో పారిశుధ్య పనులు చేయించాలన్నారు. పత్తికొండ చెరువు అలుగు ప్రాంతంలో రెండున్నర ఎకరాలు ఆక్రమణకు గురైందని జలవనరులశాఖ, రెవెన్యూశాఖ గ్రామ పంచాయతి అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించి, ఆక్రమణలు తొలగించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ప్రజలకు వైద్యం, పశు వైద్య సేవలు ఇళ్ల వద్దకే అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో ఆర్డిఓ భరత్ నాయక్, ఇరిగేషన్, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీ, ఆర్ అండ్ బీ, వైద్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, శనివారం 01, మార్చి 2025

నేర నియంత్రణకు గట్టిగా పని చేయాలి : జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు: నేర నియంత్రణకు ప్రతి ఒక్కరూ గట్టిగా పని చేయాలని, పెండింగ్ కేసులు తగ్గించాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో వ్యాస్ ఆడిటోరియంలో జిల్లాలోని డీఎస్పీలు, సీఐలు, ఎస్సైల తో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంధర్బంగా జిల్లా ఎస్పీ పోలీసు అధికారులతో మాట్లాడుతూ కర్నూలు, పత్తికొండ, ఆదోని, ఎమ్మిగనూరు సబ్ డివిజన్‌లో దీర్ఘకాలంగా ఉన్న పెండింగ్ కేసుల గురించి జిల్లా ఎస్పీ సమీక్షించి ఆరా తీశారు. పోలీసు స్టేషన్ల వారీగా కేసుల పెండింగ్‌కు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. పలు సలహాలు, సూచనలు చేశారు. కేసుల వివరాలను సీసీటిఎన్ఎస్‌లో ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలన్నారు. గ్రేవ్ కేసులు, యుఐ కేసులు, మర్డర్, రోడ్డు ప్రమాదాలు, పోక్సో కేసులు, మిస్సింగ్ కేసులు, ఎస్సీ, ఎస్టీ కేసులు, డ్రంకెన్ డ్రైవ్ కేసులు గురించి అడిగి తెలుసు కున్నారు. ఏదైనా విషయం పై పోలీసు అధికా రులను వివరాలను అడిగినప్పుడు సరైన సమాచారం ఇవ్వాలన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలతో పాటు పోలీసు సిబ్బంది కూడా ప్రతి ఒక్కరూ బైక్ నడిపేటప్పుడు లైసెన్స్‌లు, హెల్మెట్‌లు కలిగి ఉండాలన్నారు. డ్రంకెన్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్ ఆయా పోలీసుస్టేషన్ల పరిధులలో తనిఖీలు నిర్వహించాలన్నారు. సైబర్ నేరాల గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలన్నారు. ఎప్పటికప్పుడూ పెండింగ్ కేసుల వివరాలను టెలికాన్ఫరెన్స్‌లో అడిగి తెలుసుకుంటా మన్నారు. పోలీస్ స్టేషన్లను ఆశ్రయించే బాధితుల పట్ల మర్యాద పూర్వకంగా వ్యవహరించాలన్నారు. ఈ నేర సమీక్షా సమావేశంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి. హుస్సేన్ పీరా, ఏఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణ మోహన్, లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, డీఎస్పీలు జె.బాబు ప్రసాద్, కె.శీనివాసాచారి, హేమలత, భాస్కర్ రావు, ట్రైనీ డీఎస్పీ ఉషశ్రీ, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

ముగిసిన రాష్ట్ర స్థాయి ఎడ్ల పందాలు

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండలంలోని పెట్నికోట నాయుని పల్లి గ్రామాల మధ్య వెలిసిన శ్రీ గుండు మల్లేశ్వర స్వామి క్రీడ మైదానం నందు మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఎడ్ల పందాలు శుక్రవారం ముగిశాయి. పాల పళ్ళు, యు కేటగిరి విభాగాలలో ఎడ్ల పందాలను రెండు రోజులు పాటు నిర్వహించారు. జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన రాతి దూలం పోటీలను తిలకించడానికి చుట్టుపక్కల గ్రామాలలోని నాయకులు, రైతులు, ప్రజలు భారీగా తరలివచ్చారు. వచ్చిన రైతులందరికీ మూడు రోజులపాటు ఎర్రబోతుల బ్రదర్స్ ఆధ్వర్యంలో అన్నదానం గావించారు. శుక్రవారం నిర్వహించిన యు కేటగిరి (సేద్యపు ఎడ్లు) ఎడ్ల పందాలను మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి తో కలిసి ప్రారంభించారు. యు కేటగిరి విభాగంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఏడు కాండ్లు పోటీలలో పాల్గొన్నాయి. ప్రథమ బహుమతి రూ.40 వేలు కంబైండ్ వృషభములు నంద్యాల జిల్లా ప్యాపిలి మండలం డి.రంగాపురం గ్రామం జూటూరి రామకృష్ణారెడ్డి వృషభం, డోన్ మండలం మల్లెల గ్రామం ఎస్ ఎస్ ట్రేడర్స్ షేక్ మైమున్ని కి చెందిన వృషభం, రెండవ బహుమతి రూ.30వేలు కంబైన్డ్ వృషభములు ప్యాపిలి మండలం డి.రంగాపురం గ్రామం జూటూరి రామకృష్ణా రెడ్డికి చెందిన వృషభం, అనంతపురం జిల్లా యాడికి మండలం తిప్పారెడ్డిపల్లి గ్రామం సిద్ధవటం దేవేందర్ రెడ్డికి చెందిన వృషభం, మూడవ బహుమతి రూ.20వేలు సత్యసాయి జిల్లా తాడిమర్రి మండలం పెద్దకోట్ల గ్రామం బ్యాళ్ల సురేంద్ర కు చెందిన వృషభములు, నాలుగోవ బహుమతి రూ.10వేలు కొలిమిగుండ్ల మండలం కనకాద్రి పల్లి గ్రామం చెన్నా రెడ్డి గారి తిరునాథరెడ్డికి చెందిన వృషభంలు, ఐదవ బహుమతి రూ.5వేలు కంబైండ్ వృషభములు అనంతపురం జిల్లా పెద్దవడు గూరు మండలం లక్ష్మి పల్లి గ్రామం గూడూరు శివారెడ్డికి చెందిన వృషభం, వైయస్సార్ కడప జిల్లా పెద్దముడియం మండలం పాచారు గ్రామం రాచమల్లు బాలసుబ్బారెడ్డికి చెందిన వృషభం, గెలుపొందాయి. కన్సోలేషన్ బహుమతి కింద రూ.20వేలను వైఎస్సార్ కడవ జిల్లా పొద్దుటూరు ఈశ్వర్ నగర్‌కు చెందిన ఎం చెన్నకేశవ వృషభములు విజయం సాధించాయి. బహుమతులను గెలుపొందిన వృషభముల యజమానులకు జడ్పీ చైర్మన్ ఆధ్వర్యంలో అందజేశారు. కార్యక్రమంలో నాయకులు పెరం సత్యనారాయణ రెడ్డి,ఎస్వీ కృష్ణారెడ్డి, ఈశ్వరయ్య, సోమశేఖర్ రెడ్డి, యాతం సుబ్బారెడ్డి, రామసుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

నిషేధిత భూమిలో ఇంటి పట్టాలు ఇవ్వరాదు

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల కేంద్రమైన పెద్ద కడబూరు గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 262/3 నందుగల 3.30సెంట్లు భూమిలో ఎలాంటి ఇంటి పట్టాలు ఇవ్వరాదని ఫోరం ఫర్ ఆర్టీఐ జిల్లా కార్యదర్శి బొగ్గలు తిక్కన్న అన్నారు. శుక్రవారం మండల తహశీల్దార్ కార్యాలయంలో,తహశీల్దార్ గీతా ప్రియదర్శినికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో సర్వేనెంబర్ 262 /3నందు ఉన్న ప్రభుత్వ బరెల్ గ్రౌండ్‌లో 3.30 సెంట్లు ఓపెన్ సైటు ఉందని తెలిపారు. ఈ భూమి ప్రభుత్వ ఆర్ఎస్సార్ రికార్డు ప్రకారం స్మశానమని, అందులో ఇది నిషిద్ధ భూమిని సదరి స్థలంలో కొంతమంది గృహాల ఉన్న అనర్హులు కొట్టాలు వేసుకొని కబ్జా ప్రయత్నంలో ఉన్నారని ఆయన తెలిపారు. ఈ భూమిని 2016 సంవత్సరం నుండి కబ్జా కాకుండా కాపాడడం జరుగుతుందని, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ ప్రయోజనాలు కొరకు మాత్రమే ఈ స్థలమును వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఇటీవల సమస్యలేని ప్రభుత్వ భూముల్లో కొట్టాలు వేసుకున్న వారు పట్టాలకు అప్లై చేసుకోండని ప్రభుత్వం ఆదేశించడం జరిగిందన్నారు. తహశీల్దార్ పొరపాటున సమస్య ఉన్న నిషేధిత భూమిలో మాత్రమే పట్టాలు ఇవ్వడం, దరఖాస్తులు స్వీకరించడం చేయకూడదని కోరారు.

ఆరోగ్యమే.. మహాభాగ్యం

విశాలాంధ్ర - క్రిష్ణగిరి: ఆరోగ్య సూత్రాలు తప్పుగా పాటించాలని జిల్లా టీబీ మెడికల్ అధికారి డాక్టర్ మల్లికార్జున్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బోయ బొంతిరోళ్ల గ్రామంలో సర్పంచ్ జె.రవి మోహన్ ఆధ్వర్యంలో కర్నూలుజనరల్ హాస్పిటల్ సిబ్బంది ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొంతిరాళ్ల గ్రామంలో ఒక ఏడాది కాలంలో గళ్ళ పరీక్షలు చేసినప్పుడు 8 మంది టీబీ పేషెంట్లు ఉండేవారన్నారు. ప్రతి నెలలో 104 వాహనం సంచారంతో పేషెంట్లకు మందులు ఉచితంగా అందించామన్నారు. ప్రస్తుతం గళ్ళ పరీక్షలు నిర్వహించగా ఒకరికి తప్ప అందరికీ నార్మల్ రిపోర్ట్స్ వచ్చాయన్నారు పర్యవేక్షణ రికార్డులను పరిశీలించి ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీవీ కోఆర్డినేటర్ ఉమాపతి, ట్రీట్మెంట్ సూపర్వైజర్ వెంకటేశ్వర్లు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వరలక్ష్మి, ఏఎన్ఎం మేరీ తదితరులు పాల్గొన్నారు.

ఆదోని దక్షిణ మండల ఉపాధ్యక్షుడిగా చిన్న

విశాలాంధ్ర - ఆదోని క్రైం: ఆదోని దక్షిణ మండల ఉపాధ్యక్షుడిగా బీజేపీ మద్దతుదారు కౌన్సిలర్ చిన్నను ఎన్నుకోవడం జరిగిందని బీజేపీ నాయకులు మధుసూదన్ శర్మ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం బీజేపీ నాయకులు కౌన్సిలర్ చిన్నాను సన్మానించారు. అనంతరం కౌన్సిలర్ చిన్న మాట్లాడుతూ బీజేపీ ఉపాధ్యక్షులుగా నియమించిన ఎమ్మెల్యే పార్థసారథి ఆదేశాల మేరకు వార్డుతో పాటు నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మద్దతు కౌన్సిలర్ వెల్లాలె లలితమ్మ, నాయకులు జయరాం, చంద్రశేఖర్, కల్లుబోతుల సురేష్, రంగన్న యాదవ్, రాజా తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్: నంద్యాల జిల్లా ఆత్మకూరు పట్టణంలోని జి.పుల్లారెడ్డి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం ఉపాధ్యాయులు ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని పాఠశాలలో హెడ్మాస్టర్ చాంద్ బాషా అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ సాయి ప్రణీత్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఉపాధ్యాయులతో కలిసి సివి రామన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం అకాడమిక్ డైరెక్టర్ మాట్లాడుతూ సివి రామన్ యొక్క జీవిత చరిత్ర ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. సైన్స్ డే పురస్కరించుకొని విద్యార్థులు చేసిన పలు నమూనాలు ఆకట్టు కున్నాయి.

లేగ దూడల ప్రదర్శన

విశాలాంధ్ర-అవుకు: మండలంలోని కొండమనాయుని పల్లిలో రాష్ట్రీయ గోకుల మిషన్ ఆధ్వర్యంలో శుక్రవారం లేగ దూడల ప్రదర్శన కార్యక్రమాన్ని ఆళ్లగడ్డ డివిజన్ పశు వైద్య ఉపసంచాలకులు డాక్టర్ డివి రమణయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము పశు సంరక్షణ కోసం గోకులాలను మరియు పశు గ్రాస క్షేత్రాలను ప్రారంభించింది అని అన్నారు. పాడి రైతులు తమ పశువులకు లింగ నిర్ధారిత వీర్యం ద్వారా కేవలం ఆడదూడలు పుట్టే ఎద సూదులు మాత్రమే వాడాలని వాటి ద్వారా పుట్టే దూడలు ఎక్కువ పాల ఉత్పత్తి చేసే సామర్థ్యం ఉంటాయని అన్నారు. గ్రామ పెద్దలు ఆకుల నాగిరెడ్డి, ఆకుల విశ్వనాథ్ రెడ్డి, శివారెడ్డిలు పాడి రైతులకు పాల టిఫిన్లు, కాల్షియం అందజేశారు. ఈ కార్యక్రమంలో పశుగణాభివృద్ధి సంస్థ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ రాజశేఖర్, పశు వైద్య సహాయ సంచాలకులు డాక్టర్ మారుతి సకారం, వైద్యాధికారులు డాక్టర్ భారతి దేవి, డాక్టర్ రామ్ కుమార్ రెడ్డి, డాక్టర్ బ్రహ్మానందరెడ్డి, పశువైద్య సిబ్బంది రాజేష్,మహేంద్ర,నవీన్,గణేష్, ఓబులేసు, రవి, కేశాలు ,మద్దిలేటి పాడి రైతులు పాల్గొన్నారు.

జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను గుర్తించి పరిశ్రమల స్థాపనకు ప్రోత్సహించాలి : జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను గుర్తించి పరిశ్రమల స్థాపనకు ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ టమోటా, ఉల్లి, మిర్చి, మిల్లెట్స్ కు సంబంధించి ప్రాసెసింగ్ యూనిట్లు, ఇతర పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చే పారిశ్రామిక వేత్తలను గుర్తించి పరిశ్రమలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని పరిశ్రమల శాఖ, ప్రాసెసింగ్ శాఖ, ఉద్యాన శాఖల అధికారులను ఆదేశించారు.. పత్తికొండలో టమోటా ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు పై కలెక్టర్ ఆరా తీశారు. త్వరలో భూమిపూజ చేయనున్నట్లు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ అధికారి కలెక్టర్ కు వివరించారు. ఓర్వకల్లు మెగా ఇండస్ట్రియల్ హబ్ లో ఎక్స్టర్నల్,ఇంటర్నల్ రోడ్ల నిర్మాణపు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ ఆదేశించారు. అదేవిధంగా నీటి సరఫరా పైపు లైన్ నిర్మాణపు పనులు 68 శాతం అయ్యాయని, మిగిలిన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నియోజక వర్గానికి ఒక పార్క్ ఏర్పాటుకు సంబంధించి భూమి గుర్తించేందుకు సంబంధిత ఆర్డీవోలు, సబ్ కలెక్టర్లతో పరిశ్రమల శాఖ ,ఏపీఐఐసీ జెడ్ ఎం సమావేశాలు ఏర్పాటు చేసుకుని, ఇందుకు సంబంధించి వారంలోపు తనకు నివేదిక పంపాలని కలెక్టర్ పరిశ్రమల శాఖ జి ఎం ను ఆదేశించారు. కల్లూరు ఇండస్ట్రియల్ ఎస్టేట్ అభివృద్ధి అయ్యేందుకు వీలుగా ప్రతిపాదనలను రూపొందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. పరిశ్రమల శాఖ జీఎం ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ కర్నూల్ నగరపాలక సంస్థ కమిషనర్, పరిశ్రమల శాఖ అసోసియేషన్ ప్రతినిధులతో కమిటీ ఏర్పాటు చేసి, ఇండస్ట్రియల్ ఎస్టేట్ అభివృద్ధిపై పూర్తి స్థాయి ప్రతిపాదనలు రూపొందించాలని, ప్రభుత్వానికి పంపి తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.

రూ.1.69 కోట్ల పారిశ్రామిక ప్రోత్సాహకాలకు ఆమోదం: పరిశ్రమలకు ప్రోత్సాహకాల్లో భాగంగా 17 క్లెయిమ్‌లకు రూ.1.69 కోట్లకు ఆమోదం తెలపడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. కేటగిరీల వారీగా జనరల్ కింద 5, ఎస్సీ క్రింద 8, ఓబీసీ క్రింద 4, మొత్తంగా 17 మందికి ప్రోత్సాహకాలు మంజూరు చేశామని కలెక్టర్ వివరించారు. సమావేశంలో పరిశ్రమల శాఖ ఇన్చార్జి జీఎం అరుణ, ఎపిఐఐసి జోనల్ మేనేజర్, ఐలా ఛైర్మన్ రామకృష్ణారెడ్డి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ రాజామహేంద్రనాథ్, దళిత ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ కోఆర్డినేటర్ దిలీప్, లీడ్ బ్యాంక్ మేనేజర్ రామచంద్ర రావు, ఏపీఎంఐపి పిడి ఉమాదేవి, ఉద్యాన శాఖ అధికారి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్ సంఖ్య ఘనం.. కేటాయింపులు శూన్యం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : అసెంబ్లీలో ప్రవేశపెట్టిన 2025 బడ్జెట్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు, రైతంగానికి, నిరుద్యోగులకు సరైన బడ్జెట్ కేటాయించకపోవడం అంకెల గారడి బడ్జెట్ గా అభివర్ణిస్తున్నామని కాంగ్రెస్ నంద్యాల పార్లమెంటు జిల్లా డిసిసి అధ్యక్షులు, ఏఐసిసి మెంబర్ లక్ష్మీ నరసింహ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రం గుల్ల.. బడ్జెట్ అంతా డొల్ల.- ప్రజల ఆకాంక్షలకు వ్యతిరేకంగా, ఎన్నికల వాగ్దానాలను పూర్తిగా విస్మరించారని, సూపర్ సిక్స్ పథకాలకు పంగనామాలు పెట్టారని, ఇతర హామీలకు ఎగనామం పెట్టారని, ఇది మంచి ప్రభుత్వం కాదు.. ముంచే ప్రభుత్వమని తొలి బడ్జెట్‌తోనే నిరూపితమయిందని ఆయన ఆరోపించారు. సుఖీభవ పథకానికి కేవలం రూ.6,300 కోట్లు కేటాయించడం, రాష్ట్రంలో 54 లక్షల మంది రైతులు ఎదురుచూస్తుంటే.. రూ.11 వేల కోట్లు నిధులు కావాల్సి ఉంటే, కేంద్రం ఇచ్చే మ్యాచింగ్ గ్రాంట్ కోసం రైతులను నిరీక్షణకు గురి చేయడం అన్యాయమన్నారు. పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు అల్లాడుతుంటే, ముష్టి రూ.300 కోట్లు ధరల స్థిరీకరణ నిధికి ఇవ్వడం ద్రోహమేనని, తల్లికి వందనం పథకానికి నిధుల్లో కోత పెట్టారనిక్, రాష్ట్రంలో 84 లక్షల మంది విద్యార్థులకు కావాల్సింది రూ.12,600 కోట్లు అయితే.. రూ.9,407 కోట్లు మాత్రమే కేటాయించారని విమర్శించారు. ఎన్నికల హామీలను గాలికి వదిలేసి మసి పూసి మారేడు కాయ చేశారని, ఈ బడ్జెట్‌లో విజన్ లేదు, విజ్ఞం లేదు, కేవలం ఇంద్రజాలమేనని, మిషన్ లేదు, మీనింగ్ లేదు కేవలం మహేంద్రజాలమే అనిలక్ష్మి నరసింహ ఆరోపించారు.

రాష్ట్రస్థాయి వృషభ రాజముల బలప్రదర్శన పోటీలు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ: అహోబిలంలో లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా దివంగత ఎమ్మెల్యే గంగుల తిమ్మారెడ్డి జ్ఞాపకార్థం శాసనమండలి మాజీ విప్ గంగుల ప్రభాకరరెడ్డి, రామతీర్థం పుట్టాలమ్మ దేవస్థానం మాజీచైర్మన్ గంగుల మనోహర్ రెడ్డిల ఆశీస్సులతో గంగుల సుదర్శన్ రెడ్డి సారథ్యం లో ఈనెల 14, 15 తేదీల్లో రాష్ట్రస్థాయి వృషభరాజముల బలప్రదర్శన పోటీలు నిర్వహిస్తున్నట్లు అహోబిల గ్రామసర్పంచ్ నాసారివీరమ్మ, ఆళ్లగడ్డ మండల పరిషత్ ఉపాధ్యక్షులు నాసారి నరసింహప్రసాద్, అహోబిల గ్రామ రైతు కమిటీ సభ్యులు తెలిపారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 14వ తేదీన పోటీలను మాజీ ఎంపి గంగుల ప్రతాప్ రెడ్డి ప్రారంభిస్తారన్నారు. ఈనెల 14న పాలపండ్ల వృషభరాజముల బలప్రదర్శన పోటీలు, 15న కేటగిరి విభాగం వృషభ రాజముల బల ప్రదర్శన పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. పాలపండ్ల వృషభ రాజముల బలప్రదర్శన విభాగంలో విజేతలకు మొదటి బహుమతి రూ.40వేలు, రెండవబహుమతి రూ.30వేలు, మూడవబహుమతి రూ.20వేలు, నాలుగవ బహుమతి రూ.10వేలు, ఐదవబహుమతి రూ. 5వేలు, ఆరవబహుమతి రూ.3వేలు అందజేస్తామన్నారు. కేటగిరి విభాగం వృషభ రాజముల బలప్రదర్శన పోటీల్లో విజేతలకు మొదటిబహుమతి రూ. 50వేలు, రెండవ బహుమతి రూ. 40వేలు, మూడవబహుమతి రూ. 30వేలు, నాలగవ బహుమతి రూ. 20వేలు, ఐదవబహుమతి రూ.10 వేలు, ఆరవబహుమతి రూ.5వేలు అందజేస్తామన్నారు. పోటీల్లో పాల్గొను వారు ముందురోజు సాయంత్రం అహోబిలం చేరుకోవాలన్నారు. ఈ పోటీలకు యువనాయకులు గంగుల పణిక్రిష్ణారెడ్డి, గంగులభరత్ రెడ్డి, ఆళ్లగడ్డ మాజీ ఎంఎల్ ఏ గంగుల బ్రిజేంద్రారెడ్డి, ఆళ్లగడ్డ వ్యవసాయమార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గంధంరాఘవరెడ్డిలు కార్యనిర్వాహకులుగా వ్యవహరిస్తారన్నారు. ఆసక్తి కలిగిన ఉత్సాహవంతులు ఈ పోటీలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివరములకు 9490576799, 8106059800 సెల్ ఫోన్ నెంబర్లకు సంప్రదించాలన్నారు.

అట్టహాసంగా ఇంట్రా స్కూల్ సైన్స్ ఎక్స్‌పో

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని ఎన్జీవో కాలనీ నందున్న శ్రీ గురురాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో ఇంట్రా స్కూల్ సైన్స్ ఎక్స్పో - 2025 ఎగ్జిబిషన్ ఘనంగా నిర్వహించినట్లు స్కూల్ డైరెక్టర్ పి.షేక్షా వలిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండీ ఫయాజ్, శ్రీ గురు రాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ పెద్దిరెడ్డి దస్తగిరి రెడ్డి, శ్రీ రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ జి. రామకృష్ణారెడ్డి, రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసి రెడ్డి, డైరెక్టర్ పి.మౌలాలిరెడ్డి, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ జి.రవికృష్ణ కార్యక్రమంలో పాల్గొని, భారత రత్న సర్ సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఫయాజ్ మాట్లాడుతూ గురురాజ విద్యాసంస్థలలో ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని, విద్యార్థులలో ఉన్న ప్రతిభను బయటకి తీయడానికి ఉపయోగపడతాయన్నారు. పాఠశా లలో నిర్వహించిన సైన్స్ ఎక్స్‌పోలో రాకెట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మూఢ నమ్మకాలను పారద్రోలేల శాస్త్రీయ విజ్ఞానంపై విద్యార్థులు దృష్టి సారించాలని మండల విద్యాధికారి అబ్దుల్ కలాం అన్నారు. శుక్రవారం మండలంలోని పెట్నికోట గ్రామం జెడ్పి ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. పాఠశాల విద్యార్థులు తయారుచేసిన వివిధ సైన్స్ మోడల్స్ను పరిశీలించి, వివరాలను అడిగి విద్యార్థులలో ఉత్సాహం నింపారు. నేడు సైన్స్ పరంగా అన్ని రంగాలలో భారతదేశం అభివృద్ధి చెందిన దేశాల సరసన చేరిందన్నారు. ఎంతోమంది శాస్త్రవేత్తలు వైజ్ఞాన పరంగా అంతు పట్టని ఎన్నో సమస్యలను చేదించి వాటి పరిష్కారా మార్గం చూపారన్నారు. విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తి పెంచుకొవలన్నారు. మండల వ్యాప్తంగా సైన్స్ దినోత్సవ వేడుకలను ఆయా పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుధాకర్ గుప్తా, సైన్స్ ఉపాధ్యాయులు బాల మద్దిలేటి, వెంకటరమణయ్య చంద్రశేఖర్ రావు విజయ భాస్కర్ రెడ్డి, సుందర్ రాజ్, రాఘవేంద్ర,ప్రసాద్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సైన్సే అన్ని రుగ్మతలకు మందు

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్ : నగరంలోని సోమప్ప కాలనీలో వున్న సంఘం ఆఫీసులో జాతీయ సైన్సు దినోత్సవం, సత్యాన్వేషణ దినోత్స వం నిర్వహించారు. సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ సివి వర్మ నేషనల్ సైన్స్ డే ప్రాముఖ్యాన్ని, రామన్ ఎఫెక్టు గురించి వివరించారు. నక్కలమిట్ట శ్రీనివాసులు, జయన్నా, మాధవ స్వామి, రిటైర్డ్ ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు, రిటైర్డ్ లెక్చరర్ శివశంకర్, జయ, రిటైర్డ్ హెడ్మాస్టర్ రామశేషయ్య, రంగస్వామి, ప్రమోద్ చక్రవర్తి, ప్రసాద్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

- అబ్బాస్ నగర్‌లోని రవీంద్ర విద్యాసంస్థలలో నేడు డాక్టర్ సి.వి.రామన్ జన్మదినాన్ని పురస్కరించుకొని సైన్స్ ఎక్స్పో నిర్వహించడం జరిగింది. విద్యార్థులు ప్రదర్శించిన సృజనాత్మకత అంశములపై ఈ సైన్స్ ఎక్స్పో నిర్వహించారు. లో కాస్ట్, నోకాస్ట్ ను దృష్టిలోఉంచుకొని ఈ ఎక్స్పోలో కృత్యములు ప్రదర్శింపబడ్డాయి. ముఖ్య అతిథులుగా రవీంద్ర విద్యాసంస్థల అధినేత జి.పుల్లయ్య, అకాడమిక్ అడ్వైజర్ డాక్టర్ మమతా మోహన్ విచ్చేశారు.

- మాధవి నగర్ నందలి రవీంద్ర ఇంగ్లీషు మీడియం స్కూలు, రెవెన్యూ కాలనీ నందలి రవీంద్ర టాలెంట్ స్కూల్స్ నందు కరస్పాండెంట్ పీబీవీ సుబ్బయ్య ఆధ్వర్యంలో సీవీ రామన్ జన్మ దినాన్ని పురస్కరించుకుని జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ శారద, కోఆర్డినేటర్స్ అక్తర్ బేగమ్, సౌజన్య, అడ్మిన్ బాల తిరుపతి అధ్యాపకులు సుభద్ర, నాగేంద్ర పాల్గొన్నారు.

- నగరంలోని ఏ క్యాంప్ నందు గల మైపాల్ ఫార్మసీ కళాశాల యందు ఘనంగా సైన్స్ డే వేడుకలు జరిగాయి. క్లస్టర్ యూనివర్సిటీ రిజిస్టర్ డాక్టర్ కట్ట వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులు ప్రదర్శించిన వివిధ స్టాల్సిన పోస్టర్ ప్రజెంటే షన్లో వీక్షించి, వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్, డాక్టర్ స్టెల్లా సతీష్, ప్రిన్సిపల్ డాక్టర్ మహాలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కాసర్ల సురేష్, అకాడమిక్ డీన్ రాజ్ కుమార్, రఘువీర్ ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

- బాల బాలికలలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఇలాంటి ప్రయోగాత్మక ప్రయత్నాలు రేపటి భావి తరానికి శాస్త్రవేత్తలు ఈ పొరులేనని శుక్రవారం మహిళ ఐక్య సంఘం అధ్యక్షురాలు మీసాల సుమలత, భాష్యం పాఠశాల ఉపాధ్యాయులు వినోద్‌లు తెలిపారు. కర్నూలు నగరంలోని ఎన్ఆర్ పేట సంకల్ బాగులోని భాష్యం పాఠశాలలో రాయలసీమ జోన్ ఇంచార్జ్ అనిల్, ప్రిన్సిపాల్ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో జాతీయ విజ్ఞాన దినోత్సవం వేడుకలు ఘనంగా జరిపారు.

- ఆధునిక ప్రపం చంలో ప్రతి ఒక్కరి దైనందిన జీవితంలో సైన్స్ కీలక పాత్ర పోషిస్తుందని, ప్రతి అంశం వీటిపై ముడిపడి ఉందని పీడియాట్రిక్ వైద్యురాలు విజయవాణి, క్లస్టర్ ప్రిన్సిపాల్ అన్వర్ బాష తెలిపారు. సీవీ రామన్ సేవలను స్మరించుకుంటూ స్థానిక మాధవనగర్ లోని నారాయణ పాఠశాలలో ప్రిన్సిపల్ మహమ్మద్ ఆల్తాఫ్ అధ్యక్షతన శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చారు. కార్యక్రమంలో ఏజీఎం రమేశ్ కుమార్, కోఆరి నేటర్, వైస్ ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

- **కర్నూలు మండలం, నందనపల్లి** గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మిలిటరీ కాలనీలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల సీనియర్ ఉపాధ్యా యుని సాంఘిక శాస్త్రం సహాయకులు కళావతి అధ్యక్షత వహించారు. ముందుగా నోబుల్ అవార్డు గ్రహీత సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కృష్ణ మూర్తి, రామ సుబ్బారెడ్డి, రాఘవయ్య, ఇంగ్లీష్ శ్రీదేవి, నాగలక్ష్మి, ప్రమీల కుమారి, సుచరిత, తెలుగు శ్రీదేవి పాల్గొన్నారు.

కోడుమూరు మండలంలోని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల్లో శుక్రవారం జాతీయ సైన్సు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్యంగా పట్టణంలోని స్థానిక శ్రీ శ్రీనివాస ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లో విద్యార్థినీ-విద్యార్థులు జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల ఆవరణంలో రంగురంగుల ముగ్గులతో సైన్స్ పరికరాలు,శరీర అవయవాల ముగ్గులను వేసి చూపరులను ఆకట్టుకున్నారు. కేతు శారదఎస్ రుక్సానా, అరుణ, గిరి, గిడ్డయ్య ప్రసాద్ లక్ష్మణ్ అన్వర్ పాల్గొన్నారు.

ఆదోని పట్టణంలోని ఆర్డర్ లేబర్ కాలనీలో ఉన్న పురపాలక ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రమేష్ నాయుడు ఆధ్వర్యంలో సైన్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథులుగా విశ్రాంతి ఉపాధ్యాయులు రామయ్య, శ్యామల పాల్గొని విద్యార్థులు తయారుచేసిన సైన్స్ ప్రోగ్రెస్ తిలకించి అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గురురాజా, ప్రవీణ, గీత, అశ్విని, గోవిందు, రామకృష్ణ, రామాంజనేయులు, అనిత, శ్రీనివాసులు, మధుసూదన్ తదితరులు ఉన్నారు.

విజ్ఞాన శాస్త్రవేత్తల అగ్రగన్యుడు సీవీ రామన్ అని ఉషోదయ గ్రామీణ అభివృద్ధి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సిహెచ్ నాగరాజ అన్నారు. శుక్రవారం **హొళగుంద మండలంలోని** అంబేద్కర్ ఎస్‌హెచ్‌జీ, వరలక్ష్మి ఎస్‌హెచ్‌జీ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష సౌజన్యంతో నిర్వహిస్తున్న సీజనల్ హాస్టల్లో నేషనల్ సైన్స్ డే ను ఘనంగా నిర్వహించారు.

యాగంటి క్షేత్రంలో కన్నుల పండగ్గా రథోత్సవం

విశాలాంధ్ర - బనగాన పల్లె : యాగంటి శ్రీ ఉమా మహేశ్వర స్వామి వారి దేవస్థానం నందు మహా శివరాత్రి బ్రహ్మోత్సవం సందర్భముగా సాయంత్రం రథోత్సవము వేడుకలను ఆలయ ఈవో బి చంద్రుడు, ఆలయ పండితులు, ఉప సర్పంచ్ బండి మౌలిశ్వర్ రెడ్డి కన్నుల పండగ నిర్వహించడం జరిగినది. రథోత్సవం సందర్భంగా రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరా రెడ్డి మొదటి పూజ నిర్వహించి, అనంతరం రథోత్సవం ప్రారంభించారు. ఈ రథోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన శ్రీరామ కోలాటం, కోలన్న కార్యక్రమం భక్తులను అలరించాయి. ఈ కార్యక్రమంలో పాతపాడు సర్పంచ్ బెదుదల మహేశ్వర్ రెడ్డి, మాజీ ఆలయ చైర్మన్ యాగంటి రెడ్డి, సంకేశ్వర్ రెడ్డి, నారాయణరెడ్డి, రామ్ శేఖర్, భాస్కర్ రెడ్డి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.